అడల్ట్స్ ఓన్లీ కథ A

# వెల్వెట్ బ్లౌజ్

ముచ్చర్ల రజనీ శకుంతల



ఎగిసిపడే కెరటం కన్నా, ఎగిసెగిసిపడే నీ గుండె వేగం, అదీ అనాచ్ఛాదితమైనప్పుడు, నాలో ఎన్ని ఉద్వేగాలో.. మరెన్ని వూహాజనితమైన సుందర శృంగార స్వప్నాలో... నమ్మకపోతే నా కోసమే నువ్వు తెచ్చుకున్న వెల్వెట్ బ్లౌజు మీదొట్టు.

**పి.యస్:** ధృతి అంటే సంతోషం, సౌఖ్యం. నీ హితేష్(డు) అని అర్థమట. నా సంతోషం నువ్వే కదూ...!

తేదీ: ఓ వెన్నెల రాత్రి
మధుర స్వప్నం వీధి,
భావుకత్వం వూరు.

★★★

''ధృతీ..''

''ఏయ్ ధృతీ..''

''పలకవేం.. అలకా.. సిగ్గా?''

ముచ్చటగా మూడవసారి నోరు విప్పింది ధృతి.

''వెన్నెల వేళ, ప్రియ విభుడి చెంత భార్య అభిసారికై వుండాలే తప్ప, నోరు విప్పి, కాలయాపన చేయకూడదని తెలియదా?''

మెల్లిగా అతని చెవి కొసని కొరికి అల్లరిగా అన్న ధృతి మాటలు విన్న హితేష్‌లో కోరికల ఉధృతి వెల్లువైపోయింది.

నీలి రంగు బల్బు వెలుగులో, తెల్లటి, పలుచటి పొట్టమీద తన ప్రతిబింబం కనిపిస్తుందేమోనన్నంత యిదిగా తలని ఆమె పొట్టపై ఆన్చి, రెండు పెదాలతో ఆమె నాభిని ముద్దాడి...

''నీలో అల్లరీ, అణకువా, కోరికల ఉధృతీ, నీ వాడిని సంతోషపెట్టగల ధృతీ వున్నాయి..'' అన్నాడు. తన తలను ఆమె ఎదపై శయనింప చేసే ప్రయత్నంలో ముందుకు కదులుస్తూ ''పెళ్ళయ్యాక ప్రతీ జంటకు మూడు రాత్రులే గుర్తుంటాయి. కానీ, నాకలా యిష్టం ఉండదు తెలుసా?'' అంది పెద్ద ఆరిందాలా ధృతి.

''ఎందుకో..మన పెళ్ళయి పుష్కరమైంది కదా.. అందుకా?''

''ఊహూ..'' అతని నడుమును తన చేతులతో చుట్టేసి తన గుండెలకు హత్తుకుంటూ అంది.

''ప్రతీ రాత్రీ మొదటి రాత్రే కావాలి. ప్రతి రేయీ శోభనం రేయే కావాలి. సంవత్సరానికి మూడు వందల అరవై అయిదురోజుల్లో 'మిస్' కాకూడని రాత్రులే ఎక్కువుండాలి. మన మధ్య ఆ కోరికల ఉధృతి లేకపోయినా, కనీసం ప్రేమ ఉధృతి

## చర్చనీయాంశం

**పెళ్లయ్యాక కొన్ని సీన్స్‌లో నటించడానికి వెనుకాడతారు తారలు. అయితే డేర్ అండ్ డ్యాషింగ్ రమ్యకృష్ణ ఇప్పుడు ఐటెం నెంబర్ సాంగ్స్‌కే పరిమితం అన్నట్టుగా మారిపోయింది. మొన్నామధ్య సింహాద్రిలో స్పెషల్ సాంగ్‌లో కన్పించిన రమ్యకృష్ణ 'ఖుషిఖుషీగా' సినిమాలో హీరోయిన్‌గా నటించింది. తాజాగా ప్రభాస్ కొత్త చిత్రం 'అడవిరాముడు'లో ఐటెం నెంబర్ సాంగ్‌లో అందాలు ఆరబోసింది. దీన్ని బట్టి చూస్తుంటే ఆమె ఇక నుంచి ఇలాంటి సాంగ్స్‌లోనే కన్పిస్తుందేమో అంటున్నారు.**



అయినా మనల్ని పరవశంలో ముంచెత్తాలి'' అతని పెదాలను తన పెదాలతో బంధిస్తూ అంది.

వాళ్ళ పెళ్ళయి పన్నెండేళ్ళయింది. ఇద్దరికీ ఒకరంటే మరొకరికి ప్రేమ.

ఒకరంటే మరొకరికి చెప్పలేనంత యిష్టం. వాళ్ళ మధ్య మానసిక, శారీరక సాన్నిహిత్యాలకు ఎప్పుడూ భంగం వాటిల్లలేదు.

పెళ్ళయి పుష్కర కాలమైనా, పిల్లలు లేకపోయినా, ఆ బాధనెప్పుడూ పైకి వ్యక్తం చేయదు. తనకు హితేష్ కొడుకని ధృతి, తన కూతురు ధృతే.. అని హితేష్...వాళ్ళ అనుకూల దాంపత్యానికి ఈ ఫీలింగ్ ఓ పరాకాష్ట.

వాళ్ళ మధ్య అపార్థాలకి అగాథాలకి చోటు లేదు. అన్ని సమస్యలను, పిల్లల్లేరనే బాధలను, తమ సాన్నిహిత్యంతో మరిచిపోతారు.

★ ★ ★

''ఏయ్.. ధృతీ.. నువ్వు యివ్వాళ ఎంతందంగా వున్నావో తెలుసా..'' ఆమె హృదయభాగాన్ని చుంబిస్తూ అన్నాడు హితేష్.

''ఈ వేళలో ఏ మగాడికైనా, భార్య రంభలానే కనిపిస్తుంది. అవసరం, సమయం, సందర్భం అలాంటివి మరి'' అతడ్ని ఉడికిస్తూ అంది.

''ఛ..ఛ..నేనా ఉద్దేశంతో, ఆ 'అవసరం'తో అనడం లేదు. అయినా నువ్వెప్పుడూ నా కళ్ళకు అందంగానే కనిపిస్తావు'' అన్నాడు బుంగమూతి పెట్టి.

మొగుడి మాటలకు ముద్దుగా నవ్వుకుంది ధృతి. హితేష్ ఆమె హృదయభాగాన్ని రక్షా కవచంలా చుట్టుకొని వున్న బ్లౌజ్‌ను తప్పించే ప్రయత్నంలో, ఆ బ్లౌజును కాపలా కాస్తోన్న హుక్స్‌ని తప్పించే ప్రయత్నం చేస్తున్నాడు.

''అదిగో..చేతులు..చేతులతో టచ్ చేయకుండా, నా శరీరమ్మీద వున్న ఆ ఆచ్ఛాదనలను తొలగించు'' అంది అతడ్ని కవ్విస్తూ.

వాళ్ళ మధ్య యిలాంటి రొమాంచిత క్రీడలు షరా మామూలే!

హితేష్ హుషారుగా తన పెదవులకు పని చెప్పాడు. పెదాలతో ఆమె శరీరమ్మీద వున్న అచ్ఛాదనలను తొలగించే ప్రయత్నాలు మొదలెట్టాడు.

ఏ.సి. గదిలోనూ చెమటల్లు పడుతున్నాయి.

మల్లెపూలు అతని రాపిడికి నలిగి, అలిగి తీపిగా ఊపిరి వదులుతున్నాయి.

అన్ని ఆచ్ఛాదనలూ ఒక్కొక్కటిగా విడిపడిపోతున్నాయి.

ఒక్క బ్లౌజ్ తప్ప.

హుక్స్ ఎంతకీ రావడం లేదు.

క్షణ క్షణానికీ అతనిలో ఉక్రోషం..అతని ఉక్రోషం చూస్తోంటే ధృతికి ముచ్చటేస్తోంది.

''పోనీ.. ఓడి పోయ నాన ని చెప్పు..నేనే..'' ఆపై మాట్లాడలేకపోయింది సిగ్గువల్ల.

''అక్కర్లేదు..'' అంటూనే మరోసారి తన పళ్ళతో హుక్స్‌ని గట్టిగా లాగే ప్రయత్నం చేసాడు.

ఒక్కసారిగా హుక్స్‌ని పళ్ళతో పట్టి లాగేసరికి, హుక్స్ చివరలు, చిగుళ్ళకు తగిలాయి.

''అబ్బ'' అన్నాడు.

చివ్వున రక్తం వచ్చింది. ఆమె బ్లౌజుకు చిగుళ్ళకు వున్న రక్తం వచ్చి జత చేరింది.

''హితేష్..'' ధృతి కంగారు పడింది. అతని చిగుళ్ళ నుంచి రక్తం కారుతూనే వుంది.

''అయ్యయ్యో..'' అంది కదిలిపోయి అతని చిగుళ్ళను ప్రేమగా, తన పెదాలతో తాకుతూ.

''అబ్బా..'' అన్నాడు బాధతో హితేష్.

★ ★ ★

ఉలిక్కిపడి కళ్ళు తెరిచింది ధృతి.

ఎదురుగా హితేష్ లేడు. నీలిరంగు బల్బు ఒంటరిగా వున్న ధృతిని చూసి నిట్టూర్చింది.

ఆరోజు ఉదయమే క్యాంప్‌కు వెళ్ళాడు హితేష్. మళ్ళీ వారం రోజుల దాకా రాడు. రాత్రి జరిగిన సంఘటన గుర్తొచ్చింది.

రాత్రంతా అతను నొప్పితో బాధపడ్డం...

తను అప్‌సెట్ అవ్వడం...

పొద్దున్నే అతను హడావిడిగా వెళ్ళిపోవడం..

★ ★ ★

పది నిమిషాలుగా అదే పనిగా పచార్లు చేస్తోంది ధృతి.

హితేష్‌కు చిన్న బాధ కలిగినా సహించలేదు. అప్పుడెప్పుడో తన కాలి పట్టీలు హితేష్‌ను 'ఆ సమయంలో' గాయపరిచాయని, పట్టీలు వేసుకోవడం మానేసింది.

మట్టిగాజుల గలగల అతన్ని డిస్టర్బ్ చేస్తుందని తెలిసి, సింపుల్‌గా బంగారు గాజులు వేసుకుంది..

అలా అని యిప్పుడే బ్లౌజ్‌ను తను బహిష్కరించలేదు. కానీ, తన హితేష్‌ని, తన ప్రియవల్లభుడ్ని బాధపెట్టిన ఆ హుక్స్‌ని తను బహిష్కరించాలి.

'ఐ హేట్ దట్ డర్టీ హుక్..' అనుకుంది ధృతి.

భూమి మేగజైన్ చదువుతోన్న ధృతి దృష్టి ఓ కార్నర్ బాక్స్ ఐటమ్ మీద పడింది.

వెరైటీ వెల్వెట్ బ్లౌజుల ఫోటోలు వున్న బాక్స్ ఐటమ్ అది.

సంతోషంగా ఈల వేసి చెప్పులేసుకొని బయటకు వెళ్ళింది ధృతి.

★ ★ ★

వారం రోజులు భారంగా గడిచాయి.

ఆ రోజే హితేష్ వచ్చాడు.

అతనికోసం రూమ్‌ని అందంగా డెకరేట్ చేసింది. హితేష్‌కు ఉత్సాహంగా ఉంది.

ధృతిని వదిలి వెళ్ళినప్పుడు వుండే బాధ ధృతి దగ్గరకు వచ్చేసరికి 'ఉఫ్' మంటూ ఎగిరిపోతుంది.

ఇంట్లోకి అడుగుపెడుతూనే, ధృతిని గట్టిగా వాటేసుకున్నాడు.

''ఎముకలు విరిగిపోతాయి'' అంది అతని చర్యను లోలోపల ఎంజాయ్ చేస్తూనే.

''పోనీయవోయ్..కొత్తవి తెచ్చుకుందాం..'' అన్నాడు ఆమె కౌగిలిని ఎంజాయ్ చేస్తూ.

సాయంత్రం ఆరు దాటింది.

ఎక్కడికీ వెళ్ళాలని అనిపించలేదు.

బాత్రూంలో దూరి చక్కగా ఫ్రెషప్ అయి వచ్చాడు. చలికాలం కావడం వల్ల తొందరగా చీకటి పడింది.

చలికాలంలో వేసే చలి అదోలాంటి అందమైన వెచ్చదనపు ఫీలింగ్‌ని యిస్తుంది.

తలుపులన్నీ మూసేసారు.

పడగ్గదిని ఆర్టలేడీ యుద్ధక్షేత్రంగా మార్చింది ధృతి.

మల్లెల అస్త్రాలు రెడీగా వున్నాయి.

నీలిరంగు బల్బు...

ఏసి చల్లదనం..

పెర్ఫ్యూమ్.

★ ★ ★

''ధృతీ..లాస్ట్‌వీక్ నిన్ను డిస్సపాయింట్ చేసాను. ఈసారి డిస్సపాయింట్ చేయను'' అంటూ తన పెదాలకు పని చెప్పాడు.

లాస్ట్ వీక్ పందెం యాజిటీజ్‌గా కంటిన్యూ అయింది. చివరకు బ్లౌజ్ దగ్గరకి వచ్చేసరికి, ఒక్కక్షణం ఖంగుతిన్నా, సర్దుకొని, ఆమె బ్లౌజ్ అంచును చేరి..విస్మయంగా చూస్తుండిపోయాడు.

ఆమె బ్లౌజుకు హుక్స్ లేవు.


★ ★ ★

''థాంక్యూ..థాంక్యూ ధృతీ..వారం రోజుల విరహం ఈ క్షణంతో నువ్విచ్చిన 'కాంపెన్సేషన్‌తో' తీరిపోయింది. అయినా యిదేమిటి..ఈసారి నన్ను గెలిపించాలనే ఆ వెల్వెట్ బ్లౌజ్ వేసుకున్నావా?''

''ఊహూ..మిమ్మల్ని గాయపరిచిన ఆ హుక్స్‌ని, హుక్స్ వుండే బ్లౌజ్‌లను జీవితకాలం బహిష్కరించాలని... మీరు చెప్పినట్టు వినే వెల్వెట్ బ్లౌజులు తప్ప..అందుకే బీరువా నిండా వెల్వెట్ బ్లౌజులే నింపాను. హుక్స్ వున్న బ్లౌజులేమీ లేవు'' అని చెప్పి అతడ్ని మళ్ళీ యుద్ధానికి ఆహ్వానించింది.

ఈ కొత్తరకం త్యాగం చూసి ఆమె నుంచి గంట క్రితం విడివడి ఓ మూలన బిక్కుబిక్కుమంటోన్న వెల్వెట్ బ్లౌజ్ మురిసిపోయింది.

☆




## ఆశలపల్లకి

**అందరి అంచనాల్ని తారుమారుచేసే సంఘటనలు సినిమా రంగంలో ఎక్కువగా జరుగుతుంటాయి. జూనియర్ ఎన్టీఆర్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నటిస్తున్న 'సాంబ' చిత్రం గురించే అంతా చర్చించుకుంటున్నారు. 'ఎన్టీఆర్ చిత్రం ఎలా ఉండాలో అన్నిరకాల హంగులున్న చిత్రంగా దీన్ని రూపొందిస్తున్నాం' అంటున్నారు ఎమ్మెల్యేగా మారిన కొడాలి నాని. ఇరవై రెండేళ్ళ ఎన్టీఆర్ ఈ చిత్రంలో వెరైటీగా కన్పిస్తారంటున్నారు. ఈ కొత్త చిత్రంపైనే అందరి ఆశలూ.**

